

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 01-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 108 రూ॥ 6.00





నేటిధాత్రి 9

NETI DHATHRI 9

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా

"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం

కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో

ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని

"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా

మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన

విధంగానే "నేటిధాత్రి 9"

" యూట్యూబ్ ఛానల్ " కూడా

ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ

కట్టా శివ సుబ్రహ్మణ్యం

సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా

8520007444



మీ

కట్టా రాఘవేందర్ రావ్

సీఈఓ నేటిధాత్రి దినపత్రిక

8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03

Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 01-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 108 రూ॥ 6.00




# ఉప ఎన్నికలు సాధ్యమే!నా?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా!

- స్పీకర్ గడ్డం ప్రసాద్ రాజీనామా చేస్తారా?
- మంత్రి వర్గ విస్తరణ చేసి మంత్రి వర్గంలోకి గడ్డం ప్రసాద్‌ను తీసుకుంటారా!
- కొత్త స్పీకర్‌తో ఫిరాయింపుల వ్యవహారం మళ్లీ మొదటికితెస్తారా!
- కథ మళ్లీ మొదటికి తెచ్చి కాలయాపన చేస్తారా?
- కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రకంగా కూడా ముందుకు వెళ్లొచ్చు!
- అధిష్టానం అందుకు ఒప్పుకుంటుందా?
- రేవంత్ సర్కార్‌కు అధిష్టానం ఫ్రీ హాండ్ ఇస్తుందా?
- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్తారా?
- ఎమ్మెల్యేలు రాజీనామా చేసినా కాంగ్రెస్ గెలిచే అవకాశం వుందా?
- రాజీనామా చేసినా కాంగ్రెస్ పార్టీ అదే అభ్యర్థులను నిలబెడతారన్న గ్యారంటీ వుందా?
- ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పుడు ఏదైనా జరగొచ్చు?
- ఏ మాత్రం తప్పటడుగులు పడినా మొదటికే మోసం రావొచ్చు?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవికి గండం కూడా రావొచ్చు?
- ఫిరాయింపు ఎమ్మెల్యేలను గెలిపించుకుంటే తప్ప కాంగ్రెస్ కు భవిష్యత్తు వుండదు.
- ఇప్పుడున్న పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ ఆచి తూచి అడుగులు వేయాలి.
- సుప్రీం తీర్పు పిరాయింపు ఎమ్మెల్యేలకు అనుకూలమా! వ్యతిరేకమా!?
- సుప్రీం కోర్టు తీర్పులో మళ్ళీ సందిగ్ధత వుందా?
- మూడు నెలలో నిర్ణయం వెలువరించే అవకాశం వుందా!
- స్పీకర్ నిర్ణయానికి సుప్రీం కోర్టు కూడా వదిలేసినట్లేనా?
- స్పీకర్ ను ఆదేశించే అధికారం కోర్టుకు లేదని చెప్పినట్లా?
- కచ్చితంగా మూడు నెలల టైం తర్వాత ఎమ్మెల్యేలపై వేటు తప్పదా!
- రాజకీయాలలో నైతికతకు ఎప్పుడో తిలోదకాలిచ్చారు!
- ఈ తీర్పుతో మరింత పెరిగే అవకాశం లేదా?
- రాష్ట్రపతి, గవర్నర్‌లకే ఆదేశాలిచ్చిన సుప్రీం కోర్టు?
- స్పీకర్ విశేషాదికారాలపై తీర్పు ఇవ్వలేదా?
- ఫిరాయింపు ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్ గూటికి వస్తారా!
- కేసీఆర్ తో కాళ్ల బేరానికి వస్తే కేసీఆర్ కనికరిస్తారా?

హైదరాబాద్,నేటిధాత్రి:

పిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పులో బిఆర్ఎస్ గెలిచిందా? లేక కాంగ్రెస్ గెలిచిందా? ఎవరూ చెప్పలేని సందింగ్ధ పరిస్థితి ఎదరౌతోంది. సుప్రిం తీర్పు కర్ర విరక్కుండా, పాము చావకుండా వుందా? అన్న సందేహాలు కూడా వ్యక్తమౌతున్నాయి. సుప్రింకోర్టు చారిత్రకమైన తీర్పునిచ్చిందనడంలో సందేహం లేదు. పార్టీ పిరాయింపులకు చెంపపెట్టులాంటిది. కాని ఈ తీర్పు అమలు జరిగే అవకాశంవుందా? అన్నదే ఇప్పుడు ప్రజల ముందున్న ప్రశ్న. ఎందుకంటే కచ్చితంగా పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు వేయాలని సుప్రింకోర్టు చెప్పలేదు. 3నెలల సమయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని మాత్రమే సుప్రింకోర్టు తన తీర్పులు వెల్లడించింది. ఆ మూడు నెలల్లో ఏదైనా జరగొచ్చు. గుడువు ముగిసే సమయంలో అనేక రకాలైన పరిణామాలు చోటు చేసుకోవచ్చు. తీర్పు రిజర్వు చేసిన మూడు నెలల తర్వాత వెలువడిన సుప్రిం తీర్పుపై అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. ఎమ్మెల్యేలపై వేటు పడుతుందన్న భావన అందరిలోనూ వ్యక్తమైంది. కాని ఇది తుది తీర్పు కాదన్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. మూడు నెలల్లో స్పీకర్ తన నిర్ణయాన్ని వెల్లడించకపోయినా, చర్యలు తీసుకోకపోయినా సుప్రింకోర్టు మళ్లీ సుమోటోగా కేసు స్వీకరిస్తామని కూడా చెప్పలేదు. అందుకు వీలు కూడా లేదు. పైగా స్పీకర్‌కు వున్న విచక్షణాదికారాల దృష్ట్యా ఎలాంటి ఆదేశాలు కూడా ఇచ్చే పరిస్థితులు లేవన్నది తేలిపోయింది. ఆ మధ్య తమిళనాడు ప్రభుత్వం విషయంలో గవర్నర్, రాష్ట్రపతి కూడా ఎలాంటి ఫైల్‌నైనా సరే మూడు నెలల్లో నిర్ణయాలు తీసుకోవాలని సుప్రింకోర్టు తీర్పు వెలువరించింది. దానిపైనే ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. కాని స్పీకర్ విషయంలో సుప్రింకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. ఈ తీర్పు ఒక రకంగా సూచనగానే మిగిలిపోతుందా? అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. కొంత మంది ఈ విషయంలో స్పీకర్ కూడా అవసరమైతే అప్పీలుకు వెళ్లే అవకాశం కూడా వుందంటున్నారు. అప్పుడు మళ్లీ సుప్రింకోర్టు ఏం చెబుతుందన్నది కూడా ఎవరికీ అంతు పట్టకుండా వుంది. సరే స్పీకర్ సుప్రింకోర్టు వెలువరించిన తీర్పును శిరసావహించకుండా వుండేందుకు కూడా కొన్ని మార్గాలున్నాయంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మంత్రి పదవి చేపట్టాలని వుందన్న వార్తలు ఆ మధ్య వచ్చాయి. మంత్రి వర్గ విస్తరణకు ముందు ఇలాంటి వార్త సహజమే అని అందరూ అనుకున్నారు. కాని సుప్రింకోర్టు తీర్పు తర్వాత ఏదో జరుగుతుందన్న ఆలోచన ఎవరికీ రాలేదు. మూడు నెలలకు కొద్ది రోజుల ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ తన పదవికి రాజీనామా చేస్తే పరిస్దితి ఎలా వుంటుంది? అన్నది కూడా చర్చకు రావొచ్చు. స్పీకర్ పదవికి గడ్డం ప్రసాద్ రాజీనామా చేసి, మంత్రి వర్గంలో చేరొచ్చు. అప్పుడు కొత్త స్పీకర్ రావడానికి కొంత సమయం పట్టొచ్చు. ఆ తర్వాత వచ్చే స్పీకర్ మళ్లీ తాను నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం కోరొచ్చు. వచ్చే నవంబర్‌లో సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పదవీ కాలం ముగుస్తుంది. అలాంటప్పుడు కథ మళ్లీ మొదటికి రావొచ్చు? అని కూడా న్యాయ కోవిదులు అంటున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేల పిరాయింపులు అనేవి ఇది కొత్తది కాదు. ఇదే ఆఖరు కాదు. అలాంటప్పుడు స్పీకర్ నిర్ణయం మరింత ఆలస్యం కావొచ్చు. అంతిమంగా పిరాయింపు ఎమ్మెల్యేల మీద వేటు పడాల్సిందే. కాని అది ఎంత కాలం పట్టొచ్చన్నది ఇప్పటికిప్పుడు ఎవరూ చెప్పలేరు. గతంలో ఉమ్మడిరాష్ట్రంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ శాసన సభ చివరి సమావేశాల చివరి రోజు వేటు వేశారు. ఈసారి అంత దూరం వెళ్లకపోవచ్చు. అయితే తెలంగాణ ఎమ్మెల్యేల విషయంలో సుప్రిం తీర్పు దేశంలో పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేల కేసులన్నింటికీ వర్తించకపోవచ్చన్నది కూడా తెలుస్తోంది. ఈ కేసు కేవలం తెలంగాణ ఎమ్మెల్యేలకే పరిమితం చేశారు. నిజం చెప్పాలంటే సుప్రింకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును ప్రతి స్పీకర్ గౌరవించాలి. న్యాయస్ధానం తీర్పును శిరసావహించాలి. నైతికత కలిగిన ఎమ్మెల్యేలే అయితే వెంటనే రాజీనామా చేయాలి. ఈ రెండు జరిగే పరిస్దితి అయితే ఇప్పటికప్పుడు కనిపించడం లేదు. అటు వేటు వేయడానికి సమయం వుంది. లేదంటే ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్నా కూడా అంతే గడువు వుంది. అప్పటి వరకు ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇక కాంగ్రెస్ పార్టీ అదిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది కూడా చాలా కీలకమైన అంశం. ఎమ్మెల్యేల చేత వెంటనే రాజీనామా చేయించమని ఆదేశాలు జారీ చేస్తుందా? లేక వేచి చూడమని చెబుతుందా? అనేది కూడా తేలాల్సివుంది. ఎందుకంటే పిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. 10 షెడ్యూల్‌లో పిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. సబ్ క్లాస్ 141, 136లలో కొన్ని విషయాలు స్పష్టంగా చెప్పారు. కాని ఆ చట్టానికి కాళ్లు చేతులు కట్టేశారు అని కూడా అంటారు. ప్రజా ప్రతినిధులు పార్టీ మారిన వెంటనే అనర్హత వేటు పడాలని అంటున్నారే గాని, ఆ చట్టాన్ని ఎవరూ అమలు చేయడం లేదు. చట్టమైతే చేశారు..కాని దానికి పవర్స్ ఇవ్వలేదన్న చర్చలు కూడా జరుగుతున్నాయి. ఇదిలా వుంటే గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సభలో ఒక విషయం సూటిగా స్పష్టంగా చెబుతూ వచ్చారు. గెలిచిన తర్వాత ఏ ఎమ్మెల్యే అయినా పార్టీ మారితే రాళ్లతో కొట్టండన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్న పూర్తి నమ్మకం అప్పుడు కాంగ్రెస్‌లో ఎవరికీ లేదు. ఒక వేళ గెలుస్తామన్న నమ్మకం వున్నా, తాము బిఆర్ఎస్ చేసిన తప్పు చేయమని చెప్పి ప్రజల నమ్మించాలనుకున్నారు. కాని అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అదికారంలో వున్నప్పుడు తెచ్చిన పార్టీ పిరాయింపుల చట్టాన్నే కాంగ్రెస్ ఉల్లంఘించినట్లైంది. అందువల్ల ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించాలని అదిష్టానం ఆదేశిస్తుందా? అన్నది కూడా ఆ పార్టీ ముందున్న ప్రశ్న. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ ఈ పది మందిని గెలిపించుకుంటుందా? అన్నది అనుమానమే. పది మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుంటే మాత్రం కాంగ్రెస్ పార్టీకి మరో పదేళ్ల వరకు ఇబ్బంది లేదు. ఎదురు లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగుండదు. కాని ఈ పదిమంది ఎమ్మెల్యేలలో ఒక్క ఎమ్మెల్యే గెలకపోయినా, అది కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పదవీ గండం తెచ్చిపెడుతుంది. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మొదలౌతాయి. ఆదిపత్య రాజకీయం పెరిగిపోతుంది. ముఖ్యమంత్రి రేవంత్‌కు, మంత్రులకు మధ్య అగాధం పెరుగుతుంది. ఇలాంటి పరిస్తితి రావడానికి సిఎం.కారణమంటూ నాయకులు అధిష్టానానికి పిర్యాధులు చేస్తారు. ఏ రకంగా చూసినా సుప్రింకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కరమే. కాకపోతే కొంత సమయం తీసుకోవడానికి, ఊపిరి పీల్చుకోవడానికి సమయం దొరికనట్లు కనిపిస్తోంది. ఎమ్మెల్యేల పిరాయింపులపై నైతికంగా బిఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత లేదు. అప్పటి పరిస్థితులను బట్టి తీసుకున్నామని చెప్పిన, రెండుసార్లు బిఆర్ఎస్ చేసింది చట్ట పరంగా కూడా తప్పు. స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించి, ఆ ఎమ్మెల్యేతపై వేటు వేయడమే, లేక ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయడమో జరిగితే బిఆర్ఎస్ గెలిచే సీట్లు ఎన్ని అనేది కూడా చర్చనీయాంశమే. ఈ పది సీట్లలో బిఆర్ఎస్ అన్ని సీట్లు గెల్చుకోవాలి. అందులో ఒక్కసీటు కోల్పోయినా బిఆర్ఎస్ బలం పెరిగినట్లు కాదు. కేవలం సానుభూతితో గెలిచినట్లే అవుతుంది. పదికి పది గెలిచినప్పుడే బిఆర్ఎస్ బలపడిందన్న సంకేతాలు వెలువడుతాయి. పార్టీ శ్రేణుల్లో కూడా ఉత్సాహం పెరుగుతుంది. బిఆర్ఎస్ కాకుండా కాంగ్రెస్, బిజేపిలు కూడా సీట్లును గెల్చుకుంటే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మళ్లీ తిప్పలు తప్పవు. గెలుపు అంత సునాయాసం కాదు. ఈ పది మంది ఎమ్మెల్యేలు మాత్రం గెలిస్తే బిఆర్ఎస్‌కు చుక్కలే. కేసుల విషయంలో రేవంత్ సర్కారు మరింత దూకుడు పెంచడం ఖాయం. బిఆర్ఎస్ అధినేత నుంచి మొదలు అందరు నాయకులకు ఇబ్బందులు ఎదుర్కొవడం ఖాయం. ఈ పది సీట్లులలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీయే వచ్చే ఎన్నికల్లో హీరో..లేకుంటే ఆ పార్టీ జీరో...చూద్దాం..ఏం జరుగుతుందో???



నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 01-08-2025 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 108 రూ॥ 6.00


21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నిష్పక్షపాత వార్తల నిజరూపం

నేటిధాత్రి® 21

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ ,
తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా
అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శుక్రవారం 01-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 108 రూ॥ 6.00



# 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన

12లో

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం
- అధికారులతో సమీక్షించన చంద్రబాబు



**అమరావతి, నేటిధాత్రి:** రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ. 14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ. 20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ. 5,000.. కేంద్రం వాటా రూ. 2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ. 2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ. 831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయ నుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ప్లాంటేషన్, బ్యూటి ఫి కేషన్, అవెన్యూ ప్లాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాల ని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించా రు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతు లు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం



వ్యా ఖ్యా నా లు చే శా రో అందరూ

12లో

## తీర్పును స్వాగతించిన కేటీఆర్

*3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య*



**హైదరాబాద్, నేటిధాత్రి:** 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.




# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

## ప్రభుత్వానికి నోటీసులు జారీ

**హైదరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె. బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు. ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికీ చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పు

### స్వాగతించిన తెలంగాణ బీజేపీ



**హైదరాబాద్, నేటిధాత్రి:** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

## మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

### సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

## సుప్రీం తీర్పు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద

**హైదరాబాద్ , నేటిధాత్రి:** తెలంగాణలో పార్టీ మారిన

12లో

# నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



### ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.



## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

- స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ
- సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను

12లో

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు



- వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది
- ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్‌కు మెయిల్
- మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు
- రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం
- రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు

**అమరావతి, నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ- విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధు లందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధ మున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపింద న్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున

12లో

# సిఐఎస్ఎఫ్ కి ప్రాజెక్ట్ మాన్ ఆత్మబంధువు

హైదరాబాద్, నేటిధాత్రి:



ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ (ఏబిఈటి) చైర్‌పర్సన్ నీర్జా బిర్లా సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ఆర్.ఎస్.భట్టి,ఐపీఎస్ సంయుక్తంగా ప్రాజెక్ట్ మాన్ అనే మానసిక ఆరోగ్య కార్యక్రమం పురోగతిని గురువారం సమీక్షించారు.దీని కోసం సిఐఎస్ఎఫ్,ఏబీఈటి నవంబర్ 2024లో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసే అన్నారు. సిఐఎస్ఎఫ్ సిబ్బందికి అవగాహన కల్పించడం, కౌన్సెలింగ్, క్లినికల్ జోక్యాలు,శిక్షణ ద్వారా మానసిక ఆరోగ్య అవగాహన కల్పించడంలో ఏబీఈటి నిపుణుల పాత్రను సిఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ప్రశంసించారు.ప్రాజెక్ట్ మాన్ ఇప్పటి వరకు 75,181 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బందికి,వారి కుటుంబాలకు సహాయం చేసినట్లు తెలిపారు.తక్కువ-ప్రమాదకర మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి నిర్వహించడానికి తీవ్రమైన కేసులను నిపుణులకు తెలియజేయడానికి ఏబిఈటి 1,726 మంది సిఐఎస్ఎఫ్ అధికారులు,సబ్-ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చింది.ఈ రెండు అంచెల నిర్మాణం అట్టడుగు స్థాయిలో మానసిక మద్దతును మరింత అందుబాటులోకి తీసుకువచ్చింది.ఐఐఐ విమానాశ్రయం, పార్లమెంట్, ఢిల్లీ మెట్రో వంటి హైపర్ సెన్సిటివ్ యూనిట్లలో 31,000 మందికి పైగా సిబ్బందికి సైకోమెట్రిక్ అసెస్‌మెంట్‌లు నిర్వహించబడ్డాయి.తద్వారా సంభావ్య సమస్యలను ముందుగానే గుర్తించవచ్చని అన్నారు.ఈ చొరవ వల్ల నిరాశ,వైవాహిక విభేదాలు,ఆర్థిక ఒత్తిడి వంటి సమస్యల విషయంలో కౌన్సెలింగ్,జోక్యాలు లభించాయి.2024,2025 సంవత్సరాల్లో సిఐఎస్ఎఫ్ ఆత్మహత్య రేటు జాతీయ సగటు కంటే తగ్గడం గమనార్హం.ఇది ఈ చొరవ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ప్రాజెక్ట్ మాన్ విజయం,ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని,డీజీ సీఐఎస్ఎఫ్,నీర్జా బిర్లా సంయుక్తంగా రాబోయే సంవత్సరాల్లో మద్దతును కొనసాగించాలని నిర్ణయించారు.ఈ చొరవ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ డీజీ సీఐఎస్ఎఫ్ మానసిక ఆరోగ్యం మా సిబ్బందికి శారీరక దృఢత్వం అంతే కీలకం.ఈ చొరవ మా అంతర్గత మద్దతు వ్యవస్థలను బలోపేతం చేస్తుంది.మా సిబ్బంది భావోద్వేగపరంగా స్థితిస్థాపకంగా,దృష్టి కేంద్రీకరించి,కార్యాచరణకు సిద్ధంగా ఉండేలా చేస్తుంది అని అన్నారు.ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు,చైర్‌పర్సన్ - ఎంపవర్,నీర్జా బిర్లా ఇలా అన్నారు.మానసిక ఆరోగ్యాన్ని సంస్థాగతీకరించినప్పుడు ఏమి సాధించవచ్చో సిఐఎస్ఎఫ్ తో మా దీర్ఘకాలిక భాగస్వామ్యం ఒక నిదర్శనం.గత మూడు సంవత్సరాలుగా,ప్రాజెక్ట్ మాన్ దేశవ్యాప్తంగా సిఐఎస్ఎఫ్ యూనిట్లలో పిఎస్ సైకోమెట్రిక్ స్క్రీనింగ్,కౌన్సెలింగ్,పీర్ ఎంగేజ్‌మెంట్ 24ఇ7 హెల్ప్‌లైన్‌తో 75,000 కంటే ఎక్కువ మంది సిబ్బందికి మద్దతు ఇచ్చినట్లు పేర్కొన్నారు.వెల్‌నెస్ ప్రోటోకాల్‌లు,సంరక్షణను రోజువారీ వ్యవస్థలో సమగ్రపరచడం ద్వారా సమగ్ర శ్రేయస్సు కోసం సిఐఎస్ఎఫ్ యొక్క నిబద్ధతను మేము అభినందిస్తున్నాము.వీటి ఫలితంగా ఆత్మహత్య సంఘటనలో 40% తగ్గాయని అజయ్ దహియా సిఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ తెలిపారు.

# నెట్ బాల్ క్రీడలో తెలంగాణ జట్టుకు కాంస్య పథకం

కేసముద్రం, నేటి ధాత్రి



- నెట్ బాల్ క్రీడలో అత్యున్నతమైన క్రీడను ప్రదర్శించిన సెయింట్ జోన్స్ హై స్కూల్ విద్యార్థి
- కంకాల దిలీప్ ను అభినందించిన కరస్పాండెంట్ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ రెడ్డి

ఈనెల 13వ తారీకు రోజున మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సౌత్ జోన్ ఎంపిక క్రీడలలో పాల్గొని తమిళనాడులో జరిగిన సౌత్ జోన్ నెట్ బాల్ క్రీడాలలో పాల్గొనడం జరిగింది దిలీప్ తన అత్యున్నతమైన క్రీడాను ప్రదర్శించి తెలంగాణ జట్టు కాంస్య పథకాన్ని సాధించడం జరిగింది,దిలీప్ యొక్క విజయాన్ని సెయింట్ జాన్ స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఫాదర్ అల్లం శ్రావణ్ కుమార్ రెడ్డి, దిలీపును సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఏం వెంకటేశ్వర్లు ఎన్ మహేష్ లు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# లింగారెడ్డి కుమార్తె వివాహానికి మాజీ మంత్రి వర్యులు

మెట్ పల్లి, నేటిధాత్రి



వెల్లుల రోడ్ లో వి ఆర్ ఎం గార్డెన్స్ లో జరుగుతున్న మెట్పల్లి మండల మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి కుమార్తె వివాహానికి మాజీ మంత్రి వర్యులు టీ. జీవన్ రెడ్డి,రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ కార్పొరేషన్ చైర్మన్ మనల మోహన్ రెడ్డి తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

రాయికల్, నేటిధాత్రి:



ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద లావణ్య ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ సామాల్ల లత చింతకుంట సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ బొమ్మ కంటి నవీన్ కడకుంట్ల నరేష్ బాపురపు నరసయ్య మహమ్మద్ సాబీర్ పొన్నం శ్రీకాంత్ గౌడ్ బొద్దుల శివ కుమార్ కాటిపెల్లిరామ్ రెడ్డి గుమ్మడి సంతోష్ గోపాల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపుడి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- గుండెపుడి గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్ డిమాండ్

మరిపెడ నేటిధాత్రి



గురువారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో నెలకొన్నటువంటి స్థానిక సమస్యలను పరిష్కరించాలని మరిపెడ మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి కి సిపిఎం గుండెపూడి కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన గుండెపుడి గ్రామంలో సమస్యలు నెలకొన్నాయని, వీధిలైట్లు మురికి కాలువలు సరిగ్గా పనిచేయడం లేదని గ్రామంలో మూడు మంచినీటి బావులు ఉన్నా కూడా నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు, ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతునరాని, మురికి కాలువలో ఉన్న చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు పెరిగి ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామంలో తక్షణమే గ్రామ కార్యదర్శిని నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ బయ్య సురేష్, కందాల రమేష్ ఎల్లయ్య నారాయణ,అలీ శ్రీనివాస్ రెడ్డి గణేష్, సురేషు, రామ్మూర్తి, ఈమన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల లో నవోదయ పుస్తకాల పంపిణీ



మరిపెడ, నేటిధాత్రి

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాంపురం ప్రధానోపాధ్యాయులు గుగ్రం వెంకన్న గౌడ్ , తను పనిచేసే పాఠశాల లో తన సొంత డబ్బులతో (సుమారు 2000 రూపాయలు విలువచేసే) నవోదయ మెటీరియల్ ను విద్యార్థుల కు అందజేశారు, ఈ పుస్తకాల ను చిల్లంచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంద జయ చేతుల మీద విద్యార్థులకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తప్పనిసరిగా నవోదయ సీటు సాధించేలా కృషి చేయాలని సూచించడం జరిగింది. నవోదయ సీటు సాధించిన విద్యార్థులకు నవోదయలో మంచి అవకాశాలు ఉంటాయన్నారు, విద్యార్థులు కష్టపడి నవోదయ సీటు సాధించి మీ తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం లక్ష్మయ్య ,రాజేశ్వరి గణేష్, క్రాంతి , తదితరులు పాల్గొన్నారు

# నిరసన వ్యక్తం చేసిన ఆటో యూనియన్ సభ్యులు

- ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,



చందుర్తి, నేటిధాత్రి:

చందుర్తి మండల కేంద్రం లో ఆటో కార్మికులు గురువారం బస్టాండ్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేసారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడంతో ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాలని చందుర్తి మండల ఆదర్శ ఆటో యూనియన్ కార్మికులు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాలక్ష్మి గ్యారంటీ పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. దీంతో రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఆటో కార్మికులకి సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం కాకుండా రూ.15వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికి ఆటో సంక్షేమ బోర్డుగాని, ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లాంటి సంక్షేమ పథకంలో ఆటో కార్మికులకు 10 శాతం ఇళ్లు కేటాయించాలని శేషు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలం ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి బోనాల జాతర



**రాయికల్, నేటిధాత్రి:**రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గురువారం రోజున పెద్దవాగు నది తీరాన గంగమ్మ కమిటీ ఆధ్వర్యంలో గంగాదేవి, మరియు పరమశివుని విగ్రహాల ప్రతిష్టలు పండితులు కృష్ణ ప్రసాద్ శర్మ, సంతోష్ లు ఘనంగా నిర్వహించారు.. మహిళలు బెల్లపు అన్నం వండుకొని బోనం నెత్తిపై పెట్టుకుని జంబి గద్దె నుండి పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య, భక్తి పాటలతో పెద్దవాగు గంగమ్మ తల్లికి, మా పిల్లలు, మా కుటుంబాలు, బాగుండాలని మనసారా మొక్కుకొని నైవేద్యం సమర్పించారు.. అనంతరం భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి, గంగమ్మ తల్లి కమిటీ సభ్యులు, గ్రామ సేవా సమితి కార్యవర్గ సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, దాతలు, డాక్టర్ కాటిపెల్లి నారాయణరెడ్డి, కొడిమ్యాల భూస్త్రరావు, సురభి భూ రావు, విగ్రహ దాతలు ఉట్నూరి రవి, మరిపెల్లి నారాయణ గౌడ్, చెన్నమనేని వంశీయులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల సమావేశం



మహాదేవపూర్, (నేటిధాత్రి)

మహాదేవ పూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద చేయూత పెన్షన్ దార్ల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని సీనియర్ నాయకులు పత్తి మల్లేష్ మాట్లాడుతూ చేయూత పెన్షన్లన్నీ పెంచాలని వికలాంగు కి 4000 వేల నుంచి 6000, వృద్ధులు వితంతువులకి 2000 నుంచి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం గురించి వారికి వివరించి ఆగస్టు13 న హైదరాబాద్ లో జరుగు పెన్షన్ దార్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాసభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్యపాల్గొన్నారు. సమావేశం అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు:- కూర తిరుమల చారి ఉపాధ్యక్షుడు: -గుజ్జల సురేందర్ ప్రధాన కార్యదర్శి: -తాటిపల్లి సమ్మయ్య కార్యదర్శి:- మానేటి కృష్ణకుమార్, శ్యామల యశోద ప్రచార కార్యదర్శి: దాసరి రాజేశ్వరి సభ్యులు: - దామర్లకుంట చంద్రశేఖర్ వావిలాల వైకుంఠం పి రాజక్క దామర్లకుంట వెంకటమ్మ పత్తి బుచ్చయ్య ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ, రవితేజ మాదిగ దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ పాల్గొనడం జరిగింది

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రముచట్ట భద్రత కల్పించాలి



వనపర్తి నేటిదాత్రి

తెలంగాణ రాష్ట్రంలోబీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత భద్రత కల్పించాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష డిమాండ్ చేశారు వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ జనసమితి నేతలు మాట్లాడారు తెలంగాణలోబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని వారు కోరారుతెలంగాణ జనసమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో చట్టంచేసి తొమ్మిదవ షెడ్యూల్ ఈసమావేశంలో పిక్కిలి బాలయ్యశాంతారామ్ నాయక్ కె రమేష్. తదితరులు ఉన్నారు

# గుండెపుడి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- గుండెపుడి గ్రామంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మరిపెడ మండల నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్ డిమాండ్

మరిపెడ, నేటిధాత్రి



గురువారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో నెలకొన్నటువంటి స్థానిక సమస్యలను పరిష్కరించాలని మరిపెడ మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి కి సిపిఎం గుండెపూడి కార్యదర్శి బోడపట్ల రాజశేఖర్ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దత్తత గ్రామమైన గుండెపుడి గ్రామంలో సమస్యలు నెలకొన్నాయని, వీధిలైట్లు మురికి కాలువలు సరిగ్గా పనిచేయడం లేదని గ్రామంలో మూడు మంచినీటి బావులు ఉన్నా కూడా నీటి సమస్య తీవ్రంగా ఉదన్నారు, ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతునరాని, మురికి కాలువలో ఉన్న చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు పెరిగి విష జ్వరాలు పెరిగి ప్రజల అనారోగ్యానికి గురవుతున్నారని గ్రామంలో తక్షణమే గ్రామ కార్యదర్శిని నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ బయ్య సురేష్, కందాల రమేష్ ఎల్లయ్య నారాయణ,అలీ శ్రీనివాస్ రెడ్డి గణేష్, సురేషు, రామ్మూర్తి, ఈమన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

రాయికల్, నేటిధాత్రి:



ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద లావణ్య ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి, హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ సామాల్ల లత చింతకుంట సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మ్యకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ బొమ్మ కంటి నవీన్ కడకుంట్ల నరేష్ బాపురపు నరసయ్య మహమ్మద్ సాబీర్ పొన్నం శ్రీకాంత్ గౌడ్ బొద్దుల శివ కుమార్ కాటిపెల్లిరామ్ రెడ్డి గుమ్మడి సంతోష్ గోపాల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం తప్పదు



- జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్

పరకాల నేటిధాత్రి

బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం తప్పదని బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ అన్నారు.గురువారం రోజున మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారం రావాలంటే మనమంతా ఏకతాటిపై ఉండి ఏకం కావలసిన అవసరం ఉందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మన బీసీల సత్తా చాటాలని మల్లేశం గౌడ్ అన్నారు.అనంతరం గ్రామకమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కోడెల సతీష్,ఉపాధ్యక్షులు రాపర్తి శ్రీధర్ కాసగాని సాయికుమార్,ప్రధాన కార్యదర్శి చిర్ర హరీష్,కార్యదర్శులు రాన రాజేష్,ఎండి.హుస్సేన్ కోశాధికారి గోపి రాజు లింగస్వామి,కార్యవర్గ సభ్యులుగా దొమ్మటి భద్రయ్య, చిర్ర భద్రయ్య ల్,ఏదునూరి లింగయ్య,దానం ఓదెలు, కొయ్యల అనిల్ కుమార్, కొయ్యలరమేష్,తడక పూర్ణచందర్,కొక్కుల శ్రీనివాస్,దొమ్మటి రమేష్,చిర్ర రాజయ్య,చిర్ర సాంబయ్య,కోడల భాస్కర్, కోడల రాజేందర్,ఎలగందుల విష్ణు,చిర్ర వివేక్ వర్ధన్,తడక శ్రీనివాస్,చిర్ర ప్రశాంత్,గాజర్ల యల్లేశ్వర్ బీసీ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ గారిని కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ నేటిధాత్రి:



అసెంబ్లీ స్పీకర్ గారిని గడ్డం ప్రసాద్ కుమార్ గారిని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి కొరకు అభ్యర్ధించిన శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు.

# గోదావరి లోయ ప్రతిఘటన వీర యోధుడు లింగన్న

- విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్ట్ కార్యకర్త లింగన్న
- వేములపల్లి వెంకట్రామయ్య,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు





**నేటి ధాత్రి బయ్యారం:**
విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన విప్లవ కమ్యూనిస్టు కార్యకర్తగా లింగన్న పని చేశాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన లింగన్న 6వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,లింగన్న తన 20వ సంవత్సరంలోనే పార్టీలో చేరి,కొంత కాలం తరువాత పూర్తి కాలం కార్యకర్తగా పని చేసాడని, కొద్ది రోజుల్లోనే ప్రతిఘటనా దళాల్లో చేరాడని,తన క్రమశిక్షణ, దృఢదీక్షతో దళ కమాండర్ బాధ్యత నిర్వహించాడని కీర్తించారు.క్రమ క్రమంగా ఎదిగి రాష్ట్ర నాయకుడిగా అభివృద్ధి అయ్యి,పార్టీలో సిద్ధాంత పరంగా తన అధ్యయనాన్ని అభివృద్ధి చేసుకున్నాడని అన్నారు. రాజకీయాలలో నిలకడగా సుదీర్ఘ కాలం ప్రయాణించి, క్రమ శిక్షణకి మారు పేరుగా మారాడన్నారు. పార్టీ విధానాల ను ఉక్కు క్రమశిక్షణ గల సైనికునిగా అమలు చేశాడు.మట్టిలో మాణిక్యం లింగన్న.ఆదివాసీల సమస్యలపై ముఖ్యంగా పోడు భూములు ప్రజలకే దక్కాలని అవిరామరంగా పోరాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అడవి చట్టాల అపహరణకి వ్యతిరేకంగా పోడు రైతులను ఏకం చేసి,వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి అహర్నిశలు కృషి సల్పాడని,అందుకే లింగన్న భూమిలో విత్తనంలా ప్రజల గుండెల్లో హత్తుకుపోయాడని తెలిపారు. రోళ్లగడ్డ లోని పండగట్టలో లింగన్న దళంపై కాల్పులు చేయగా లింగన్న కాలికి తూటా తగిలి తప్పించుకోలేక పోయాడని, క్షతగాత్రుడయిన లింగన్న ను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని బూటకపు మాటలు చెప్పారని విమర్శించారు.అధికారం మార్పిడి జరిగి 70 సంవత్సరాలు గడిచినా ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో పాలకవర్గాల తీరువుంది. నేటి బీజేపీ ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులకు, భూస్వాములకి, కోటీశ్వరులకి ఊడిగం చేస్తుందని వారు దుయ్యబట్టారు.ప్రజల హక్కులను కాలరాస్తున్న క్రమంలో, ప్రశ్నించిన వారిని నిర్బంధిస్తు, ప్రజల ప్రాథమిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా హరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడడమే ప్రతిఘటనా పోరాట యోధుడు లింగన్న కి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ సంతాప సభ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతిరావు,కే గోవర్ధన్,గౌని ఐలయ్య లు ప్రసంగించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వెంకన్న,మోకాళ్ళ మురళీ కృష్ణ,బందారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు,జడ సత్యనారాయణ,ఊకే పద్మ,పుల్లన్న,జి. సక్రు,హెచ్. లింగ్యా, ఇ.శ్రీశైలం,గుజ్జు దేవేందర్, శివ్వారపు శ్రీధర్, తుడుం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల(పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
ఓదెల మండలం పోత్కపల్లి ప్రైవేట్ స్కూల్ బస్సులను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ దీకొండ రమేష్ ఈరోజు స్కూల్ బస్ లను తనిఖీ చేసి డ్రైవర్స్ కు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ పిల్లలను తీసుకెళ్లే వెహికిల్స్ కు తప్పనిసరిగా కండిషన్ లో ఉంచుకోవాలని,ఫిట్ నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని స్కూలు బస్సులను నడిపే డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్? వేసుకోవాలి. ఇన్సూరెన్స్, పర్మిట్, అటెండర్ లేని బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల బస్సులు నడిపితే చట్టవరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్ లలో పరిమితికి మించి విద్యార్థులను తరలించకూడదని, మద్యం సేవించి వాహనం నడపవద్దు అని అటువంటి వాహనాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

# ప్రతీ ఉద్యోగి ఉద్యోగ విరమణ తప్పనిసరి



- డివైసీఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
ప్రతి ఉద్యోగి తన జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో డివైసిఎంఓ గా విధులు నిర్వహించే డాక్టర్ జక్కుల ప్రభాకర్, స్వీపర్ గా విధులు నిర్వహించే గూడెపు పూలమ్మ లు ఉద్యోగ విరమణ పొందారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన సభ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా డివైసిఎంఓ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడారు. డాక్టర్ ప్రభాకర్ ఉద్యోగరీత్యా 30 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్నారని, వారు వారి కుటుంబంతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. స్వీపర్గా విధులు నిర్వహించే గూడెం పూలమ్మ 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్నారని ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, సంక్షేమ అధికారి ఎండి మాధార్ సాహెబ్, సూపరింటెంట్ కృష్ణమూర్తి , మ్యాట్రిన్ విజయలక్ష్మి, ఏఐటియుసి ఫిక్స్ సెక్రటరీ నాగేంద్ర భట్టు, వార్డ్ బాయ్స్, నర్సులు, ఉద్యోగులు, డాక్టర్లు పాల్గొన్నారు.

# మండల సమైక్య ఆధ్వర్యంలో ఏపీఎం కు వీడ్కోలు



**ఓదెల(పెద్దపల్లి జిల్లా) నేటిధాత్రి:**
ఓదెల మండలం లో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా పనిచేస్తున్న మెండి లతామంగశ్వరి 8 సంవత్సరాలుగా ఓదెల ఏపిఎం గా బాధ్యతలు చేపట్టి ఈ రోజు బదిలీపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఏపీఎంగా బదిలీపై వెళ్లడం జరుగుతుంది. ఈ సందర్భంగా మండలంలోని గ్రామ సమైక్యల అధ్యక్షులు గ్రామ సంఘం అసిస్టెంట్లు మరియు సిబ్బంది అందరూ ఏపియం ని శాలువాలతో సన్మానించి వీడ్కోలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర, రాము, సీసీలు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ రాజకుమారి, స్త్రీనిధి మేనేజర్ ప్రభాకర్ ,పవన్, భవాని, రమేష్, రాము మండల సమైక్య పాలకవర్గ సభ్యులు ఆలేటి స్వప్న రెడ్డి , పి.అనూష, జెఅనూష మరియు విఓ అధ్యక్షురాల్లు, వివోఏ లు పాల్గొనడం జరిగింది.

# ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపిన సీతంపేట వాసులు



**ముత్తారం, నేటిధాత్రి**
ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సీతంపేట గ్రామం లోని హనుమాన్ టెంపుల్ వద్ద బోర్ వేయడం జరిగింది గత కొద్ది సంవత్సరముల నుండి హనుమాన్ టెంపుల్ వద్ద సుమారు 100 మంది హనుమాన్ భక్తులు మరియు బ్రహ్మం భక్తులు దీక్ష తీసుకుంటున్నారూ వారికి హనుమాన్ దేవాలయం దగ్గర నీరు లేక స్నానాలకు త్రాగడానికి ఇబ్బంది పడుతున్నారు ఇట్టి విషయాన్ని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి బోర్ వేయించారు హనుమాన్ భక్తులు బ్రహ్మం భక్తులు సీతంపేట గ్రామ ప్రజలు ఐ టి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకి కృతజ్ఞతలు తెలిపారు సహకరించినటువంటి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కి గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య మాజీ సర్పంచ్ పులిపాక నగేష్ మాజీ సర్పంచులు లింగం రామయ్య గంగుల రాజలింగు ఇరుగురాల రాజమల్లు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కూరాకుల పర్వతాలు కాంగ్రెస్ నాయకులు ఇండ్ల సది మామిడి సంపత్ గంగుల కుమార్ ఇందారపు నవీన్ లింగం చంద్రయ్య రావుల రాజ్ కుమార్ రావుల కుమారస్వామి గంగుల రాజయ్య బండి శంకర్ మామిడి రామయ్య బియ్యాల కిరణ్ కూరాకుల ఓదెలు జక్కుల ఓదెలు ఇండ్ల ఓదెలు లింగం రాజయ్య లింగం మల్లయ్య నూనేటి ఓదెలు పాల్గొన్నారు

# చిన్నారి బాలునిపై గుర్తు తెలియని అగంతకుడు కత్తితో దాడి



**కేసముద్రం, నేటిధాత్రి**
కేసముద్రం మండలంలోని నారాయణపురం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి నిద్ర పోతున్న చిన్నారి బాలుడు పై కత్తితో దాడి చేసిన సంఘటన జరిగింది, స్థానికులు గాయపడిన బాలుడి నానమ్మ మంగమ్మ తెలిపిన కథనం ప్రకారం.. పందుల మునీష్ కుమార్ (6) నారాయణపురం యుపిఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడు. తండ్రి పేరు ఉపేందర్, తల్లి శిరీష ముగ్గురు సంతానం, రోజువారి వృత్తిరీత్యా డ్రైవర్ పని నిమిత్తం వెళ్లి రావడం జరిగిందని, గాయపడిన బాలుడు పెద్ద కుమారుడు పందుల మనీష్ కుమార్ తల్లిదండ్రులు ఉపేందర్ శిరీష మరో బాలుడు ఒకే దగ్గర పడుకోవడం జరిగిందని, ఇంటికి రెండు డోర్లు ఉంటాయి ఒకదానికి లోపల బేడమ్ (గొళ్లెం) ఉందని, గొల్లం లేని మెయిన్ డోర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో బాలుడు మునిష్ కుమార్ రోదిస్తుండగా గుర్తించిన నానమ్మ మంగమ్మ తండ్రి ఉపేందర్ చూడడంతో బాలుడు స్కూల్ యూనిఫామ్ పై రక్తస్రావంతో ఉండడంతో వెంటనే గ్రామంలోని ఓ వైద్యుని దగ్గరికి తీసుకెళ్లామని, ఆ వైద్యుడు మహబూబాబాద్ ఆసుపత్రికి తీసుకెళ్లమనడంతో వెనుతిరిగామని, ఈ క్రమంలో వైద్యుని ఇల్లు బొద్రాయి దగ్గర ఉండడంతో కారులో బొద్రాయి వద్దకు వచ్చి వెనుతిరిగి వెళ్ళారని ఓ వ్యక్తి తెలిపాడు. అనంతరం మహబూబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లడం జరిగిందనీ, గతంలో చిన్న కుమారుడు ఎనిమిది నెలల క్రితం వాటర్ సబ్బులో పడి మృతి చెందాడని , నాకు గ్రామంలో ఎలాంటి వారితో శత్రుత్వం లేదని గుర్తుతెలియని అగంతకుడు నా బాలుడిని గాయపరిచినట్లు తెలిపారు. అని తెలుసుకున్న కేసముద్రం పోలీసులు ట్రైనింగ్ ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది విచారణ చేపడుతున్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టీపీసీసీ సభ్యులు రఘునాథరెడ్డి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డ్ విద్యానగర్ ఏరియాలో 4.75 లక్షల డిఎంఎఫ్టీ నిధులతో 92 మీటర్ల సిసి రోడ్డు పనులకు గురువారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, టిపిసిసి సభ్యులు రఘునాథరెడ్డి లు భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. 17వ వార్డు అభివృద్ధి కోసం 25 లక్షల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను చేయించడం జరుగుతుందని తెలిపారు.బడ్జెట్ లేని కారణంగా పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు. ఇకనుండి అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులను విడుదల చేయించారని త్వరలోనే పనులు సైతం ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, రవీందర్, వెంకటేష్ కిష్టయ్య, రాజయ్య, కళ్యాణ్, కనకరాజు, వేణు, రమేష్, విజయ, పుష్ప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేత



**వనపర్తి నేటిదాత్రి**
వనపర్తి పట్టణంలో లో పాత మార్కెట్ యార్డ్ శ్రీ గణపతి దేవాలయం అధ్యక్షులు మారం బాలకృష్ణ కూతురు వివాహ వివాహ వేడుకలకు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నేత నాగబంది యాదగిరి దంతులు పాల్గొన్నారు ఈ మేరకు మారం బాలకృష్ణను శాలువతో ఘనంగా సన్మానం చేశారు నూతన వదువరులను నాగబంది యాదగిరి దంపతులు ఆశీర్వదించారు

# అంతర్జాతీయ యోగా శిక్షణకులు మాధవరెడ్డి కి ఘన సన్మానం

- ప్రపంచానికి యోగా, జ్ఞానాన్ని అందించింది. మన భారతదేశమే



**రాయికల్, నేటిధాత్రి:**
రాయికల్.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో సుమారుగా 5 లక్షల రూపాయలతో ప్రత్యేకంగా ఒక రూం నిర్మించి గ్రంథాలయం ఏర్పాటు చేసి, నిత్యం విద్యార్థి వృద్ధికి కృషి చేస్తున్న ఇదే గ్రామానికి చెంది హైదరాబాద్ స్థిరపడిన కాటిపెల్లి నారాయణ రెడ్డి ని, అంతర్జాతీయ యోగా శిక్షణకులు మాధవరెడ్డి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ, ఉపాధ్యాయ బృందంలు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటో లు బహూకరించారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీత లను ప్రదానం చేసారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన జరిగిన యోగాతో సంపూర్ణ ఆరోగ్యంపై జరిగిన సమావేశంలో నారాయణ రెడ్డి మాట్లాడుతూ ముస్ముందు పాఠశాలకు ఎటువంటి సహాయమైన చేస్తానని, విద్యతోనే జ్ఞానం లభిస్తుందని అందరు బాగా చదివి ఉన్నత శిఖరాలలు అధిరోహించాలని అన్నారు. అంతర్జాతీయ యోగా శిక్షకులు శనివారపు మాధవరెడ్డి విద్యార్థులకు యోగా, ధ్యానం నిత్య జీవితంలో వీటి ఆవశ్యకతలపై అవగాహన కల్పించి, ఆసనాలు, యోగా, ధ్యానం నేర్పించారు. ప్రపంచానికి యోగా, ధ్యానం జ్ఞానం అందించినది మన భారత దేశమేనని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో జీయావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి**
శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని గురువారం తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన గోపురం వద్ద దేవస్థాన అధికారులు, పండితులు, ఇతర సిబ్బంది వేద మంత్రోచ్చరణల మధ్య స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మల్లికార్జున స్వామి, భ్రమరాంభ అమ్మవారిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. అనంతరం శ్రీశైలం డ్యాంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బోటు ప్రయాణం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధిపై మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. పర్యాటక అవకాశాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన, భద్రత, పర్యాటక ప్రదేశాల అభివృద్ధి తదితర విషయాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు శ్రీశైలం లో ఆల్ ఇండియా వెలమ సంక్షేమ భవన్ ను మంత్రితో కలిసి ప్రారంభించి, అనంతరం అక్కడ జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు

# ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి నేటిధాత్రి**
విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎం లు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు, పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గణపురంనేటిధాత్రి**
గణపు రం మండలం గాంధీనగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వర్గస్తులైన కీర్తిశేషులు కీర్తి శ్రీకాంత్ దిన కర్మ కు హాజరైన భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ మాజీ తాజా సర్పంచ్ మాధం మమత – సుధాకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, కాంగ్రెస్ నాయకులు గుడ్డేటి సురేష్, కడారి సుమన్, వేంపటి సురేందర్, పల్లెవెని రాజయ్య,బోల్ల భిక్షపతి, తుముల కుమార్, బొళ్ళశంకర్,కీర్తి శంకర్,కీర్తి భద్రయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు ప్రమోద్,అందరు కలిసి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీ ల బియ్యాన్ని మరియు ఆర్థిక సాయం 2500 రూపాయలు అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకొని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 01-08-2025 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 108 రూ॥ 6.00




# నిధుల బెంగతో కునారిల్లుతున్న శాస్త్ర -సాంకేతిక పరిజ్ఞాన రంగం

## ఆర్&డీని ఉత్పత్తి, లాభాలతో సరిపోల్చకూడదు

- రిస్క్ ఎక్కువ, కానీ ప్రయోజనం అపారం
- ప్రభుత్వ మద్దతు ఉత్ప్రేరకంగా వుండాలి
- 'ఇన్నోవేషన్‌కు' ప్రభుత్వం ఇచ్చే నిర్వచనం అందరికీ అర్థంకావాలి
- ఇన్నోవేషన్ ప్రతిపాదనలకు, ప్రభుత్వ ప్రాధాన్యతకు పొంతన వుండటంలేదు
- ఈ విషయంలో ఇజ్రాయిల్ ఆదర్శం

**హైదరాబాద్,నేటిధాత్రి:**

శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల్లో 2016లో ప్రారంభించిన 'నిధి' విజయవంతమైన కార్యక్రమంగా పరిగణించాలి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ దీన్ని అమలు పరుస్తోంది. ప్రారంభం నాటినుంచి ఇప్పటివరకు 'నిధి' పథ కం కింద 175 ఇంక్యుబేషన్ సెంటర్ల ద్వారా 13వేల స్టార్టప్‌లను ప్రారంభించడమే కాదు, 1,30,000 ఉద్యోగాల కల్పన జరిగింది. వీటితోపాటు 11వేల మేధోపరమైన ఆస్తులు కూడా సమకూరాయి. ఈ రంగంలో చెప్పుకునే విజయగాధలకు ఉదాహరణగా 'ఫోర్జ్' (దేశంలో మానవ రహిత వాహనాల తయారీలో అగ్రగామి సంస్థ), 'ఆటోంబర్గ్' (సృజనాత్మక రీతిలో వినియోగదా రుల వస్తువుల రూపకల్పనకు ఈ సంస్థ ప్రసిద్ధి. అత్యంత తక్కువ విద్యుత్ ఖర్చుతో తిరిగే ఇంధన సామర్థ్యం కలిగిన బీఎల్‌డీసీ ఫ్యాన్లను ఈ సంస్థ తయారుచేస్తుంది), 'ఏథెర్' (విద్యుత్ స్కూటర్లతయారీ సంస్థ)లను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. అయితే గత తొమ్మిదేళ్లుగా పరిశీలిస్తే ఇటీవలి కాలంలో 'నిధి' పథకానికి ప్రభుత్వ గ్రాంట్లు నిలిపివేయడమే విచిత్రం! ఈ పథకం కింద చేపట్టే ప్రొమోటింగ్ అండ్ యాక్సిలరేటింగ్ యంగ్ అండ్ యాస్పైరింగ్ ఇన్నోవేటర్స్ అండ్ స్టార్టప్స్ (ప్రయాస్)కింద రూ.10లక్షల చెల్లింపు, అదేవిధంగా నిధి ఎంటర్‌ప్రెన్యూర్ ఇన్ రెసిడెన్స్ (ఈఐఆర్) కార్యక్రమం కింద నెలకు రూ.30వేల చెల్లింపులు ప్రస్తుతం నిలిచిపోయాయి.

'నిధి' పథకానికి ముందు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీఐబీ)కి సంబంధించిన బయోటె క్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ఏసీ), బయోటెక్నాలజీ ఇగ్నిషియన్ గ్రాంట్ (బీఐజీ) పేరుతో నిధులు మంజూరు చేసే కార్యక్రమాన్ని 2012లో ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద 12వేల దరఖాస్తులు రాగా, 'బిగ్' గ్రాంట్లు 950 కంపెనీలకు మద్దతు కల్పించాయి. ఇవి 125 రకాల కొత్త ఉత్పత్తులు చేయడమే కాకుండా 500 మేధోపరమైన ఆస్తుల (ఐపీ)ను సృష్టించగలిగాయి. ఈ కార్యక్రమం కింద మద్దతు లభించిన కంపెనీల్లో 'ప్యాడ్‌కేర్' ఒకటి. ఈ కంపెనీ 'శానిటరీ ప్యాడ్'ల రీసైక్లింగ్‌కు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచంలోనే మొట్టమొదటిసారి అభివృద్ధి చేసింది. బిజినెస్ రియాల్టీ షో 'షార్క్ ట్యాంక్' ద్వారా ఇది ఎంతో ప్రాచుర్యం పొందింది. 'బిగ్' విజయవంతం కావడమే కాదు తర్వాతికాలంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ఒక నమూనాగా నిలిచింది.

'నిధి' కార్యక్రమం మాదిరిగానే 'బిగ్' కింద అందించే గ్రాంట్ మొత్తం ఎంతో ప్రోత్సాహకరంగా వుండేది. అంటే 18నెలల కాలంలో రూ.50లక్షలు గ్రాంట్ ఆయా స్టార్టప్ కంపెనీలకు అందేది. యు.ఎస్. అమలు చేసిన స్మాల్ బిజినెస్ రీసెర్చ్ ఇన్నోవేషన్, ఫేజ్-1 గ్రాంట్ కింద లక్ష డాలర్లుమంజూరు చేసిన విధంగానే 'బిగ్' కింద కూడా మన ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరుచేసేది. ఇది పదమూడేళ్లపాటు కొనసాగింది. విచిత్రమేమంటే 'నిధి', 'బిగ్' కార్యక్రమాలు ఎన్నో విజ యాలను నమోదు చేసినప్పటికీ గత 18 నెలలుగా వీటికి గ్రాంట్ల రూపంలో నిధులు మంజూరు కేవలం పరిపాలనా పరమైన కారణాలవల్ల నిలిచిపోవడం విషాదం. దారుణమైన విషయమేం టంటే ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక విఫల పథకాలకు నిధుల మంజూరు యథాతథంగా కొనసాగుతున్నప్పటికీ, శాస్త్ర-సాంకేతిక రంగంలో ఈ రెండు కార్యక్రమాలు అద్భుత విజయాలు సాధించినా నిర్లక్ష్యం వహించడం దారుణం. ముఖ్యంగా మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మరియు వికసిత్ భారత్-47 వంటి కార్యక్రమాలను కేంద్రం ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో శాస్త్ర-సాంకేతిక రంగాల్లో విజయం సాధించిన ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలకు ఆర్థికపరమైన మద్దతును నిలిపేయడం కేవలం వాటి ఊపిరి నొక్కేయడం తప్ప మరోటి కాదు.

### 'నిధి' గ్రాంట్ పొందిన ప్రతి స్టార్టప్ ఇంక్యుబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ (ఎస్ఐఐసీ) విజ యం సాధించడం గమనార్హం.

ఇంక్యుబేటర్లను భాగస్వాములుగా చేసుకోవడం, వాటికి నిధులు సమకూర్చడం ద్వారా బాలోపే తం చేయడం అనేది 'నిధి' కార్యక్రమం కింద అనుసరించే విధానం. ఈవిధంగా వాటికి సాధికారత, స్వేచ్ఛ కల్పించడం ప్రధాన లక్ష్యం. 'నిధి' విజయవంతం కావడానికి ప్రధాన కారణం అది ఇంక్యుబేటర్ల నెట్‌వర్క్‌పై ఆధారపడి పనిచేయడం. దీని అమలులో వికేంద్రీకరణ వల్ల బహుళ సానుకూల ఫలితాలు వచ్చాయి. 'నిధి ఈఐఆర్' పథకాన్ని అమలు చేసేది 'నిధి' ఛత్రచ్ఛాయలో పనిచేసే సంస్థలే. ఈ పథకం అమలులో ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపికచేసి, వారికి కావలసిన మద్దతును అందించి, అభివృద్ధికి దోహదం చేయడం ప్రధానాంశం. ఇక్కడ ఇంక్యుబేటర్లను ఉపయోగించడం ఈ కార్యక్రమాలు వేగంగా,మరింత సమర్థవంతంగా ముందుకెళ్లడానికి దోహదం చేసింది. ఇందులో అనుసరించిన పంపిణీవిధానం నిధుల గతిశీలతను మరింత సత్వ రం చేసింది. ఎక్కడో రాజధాని ఢిల్లీలో వుండే బ్యూరోక్రాట్ల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేకంటే, ఇం క్యుబేటర్లలో పనిచేసే నవకల్పనలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, అనుభవం, సంబంధిత పరిజ్ఞానం కలిగిన సిబ్బందితో పనులు తేలిగ్గా అవడం ఇక్కడ ప్రధాన విషయం. 'నిధి' ఇతర ప్రభుత్వ ఆధీనంలోని కేంద్రీకృత విధానాల మాదిరి కాదు. అక్కడ అడుగడుగునా అడ్డంకులు, నిరోధాలు తప్ప సానుకూల మరియు ప్రోత్సాహక వాతావరణం వుండదు. 'నిధి' నెట్‌వర్క్ ఇంక్యుబేటర్లతో కూడి వుండటం వల్ల గ్రాంట్లు సత్వరం మంజూరయ్యేవి. బీఐఆర్ఏసీ కార్యక్రమాల మాదిరిగా కాకుం డా 'బిగ్' కార్యక్రమం కూడా 'బిగ్' భాగస్వాముల ద్వారానే అమలైంది. ఇటువంటి మొత్తం ఎని మిదిమంది భాగస్వాముల్లో వెంచర్ సెంటర్ మరియు ఎస్ఐఐసీ, ఐఐటీ కాన్పూర్ ఒకటి. ఆవి ధంగా ఐఐటీ కాన్పూర్ ఇంక్యుబేటర్ 'నిధి' కార్యక్ర మంతో అనుసంధానమైంది. ఇది కొన్నేళ్లపాటుకొనసాగింది. 'నిధి' పథకం కింద ఐఐటీ కాన్పూర్‌కు రూ.కోటి బదిలీ అయ్యేవి. ఈ మొత్తాన్ని ప్రతిభావంతులైన అభ్యర్థులు ఒక్కొక్కరికి రూ.10లక్షలకు మించకుండా ఆర్థిక సహాయంగా అందించేందుకు వీలుండేది. నిధులు అందగానే ఐఐటీ కాన్పూర్ 'అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు'అని ప్రకటన జారీచే సేది. ఆవిధంగా అప్లై చేసిన అర్హులైన వారికి కేవలం ఒకటిన్నర రెండు నెలల్లో గ్రాంట్ మంజూరయ్యేది.

### ఇదే 'నిధి' పథకంలో అద్భుతమైన వెసులుబాటు.

'నిధి' కార్యక్రమం కింద మొత్తం ఐదు పథకాలున్నాయి. అవి వరుసగా 'నిధి ఈఐఆర్', 'నిధి ప్రయాస్', 'నిధి సీడ్ సపోర్ట్ సిస్టమ్ (ఎస్ఎస్ఎస్)', 'నిధి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' మరియు 'నిధి యాక్సిలరేటర్'. ఎవరికైతే అద్భుతమైన ఆలోచనలు కలిగి కాగితంపై వాటిని పెట్టగలిగినా, వాస్తవరూపంలోకి తీసుకొని రావడానికి నిధులు మరియు ఇతర మద్దతు అవసరమవుతుందో అటువంటివారికి 'నిధి ప్రయాస్' ప్రధానంగా ఉపయోగకారి. మొగ్గస్థాయిలో వున్న ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు 'నిధి ఈఐఆర్' ఫెలోషిప్ మాదిరిగా ఉపయోగపడుతుంది.

వీటికి అదనంగా 'నిధి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్లు' (టీబీఐ), 'నిధి ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్లు' (ఐటీబీఐ) పథకాలు కూడా అమల్లో వున్నాయి. ఇవి ప్రధానంగా స్టార్టప్‌ల కంటే ఇంక్యుబేటర్లపైనే దృష్టి కేంద్రీకరిస్తాయి. అయితే దీని తుది లక్ష్యం మాత్రం స్టార్టప్‌లే! ఈ పథకాలన్నీ ఎంటర్‌ప్రెన్యూర్స్ మరియు స్టార్టప్‌లకు వాటి ప్రయాణంలోని ప్రతి దశలో తగిన మద్దతును అందిస్తాయి. నాలెడ్జ్ క్రియేషన్, సాంకేతికాభివృద్ధి వాటి అనువర్తనాలు, అవసరమైన వాతావరణాన్ని కల్పించడంలో ఈ మద్దతు కొనసాగుతుంది. అయితే బీఐఆర్‌సీలు అమలు చేసే 'బిగ్' ఇంతటి విస్తృతస్థాయి మద్దతు కల్పించదు. అయితే బీఐఆర్‌సీలు ఫెలోషిప్‌ను అందిస్తాయి. 'సోషల్ ఇన్నోవేషన్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్' (ఎస్ఐఐపీ) ఇందుకు ఉదాహరణ. 'బిగ్', 'ఎస్‌బీఆర్ఐ' (స్మాల్ బిజినెస్ ఇన్నోవేషన్ బిజినెస్ ఇనిషియేటివ్), 'బీఐపీపీ' (బయోటెక్నాలజీ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ ప్రోగ్రామ్), 'సీడ్' (సస్టైయినబుల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఫండ్), 'లీప్' (లాంచింగ్ ఎంటర్‌ప్రెన్యూర్ డ్రివెన్ అఫర్డబుల్ ప్రొడక్ట్ ఫండ్), యాక్టిలరేటింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ వంటివి బయోటెక్నాలజీ రంగంలో నిధులు సమకూర్చడానికి అద్భుతమైన ఒకరూపాన్ని ఏర్పరుస్తున్నాయి.

ఇక 'నిధి' కార్యక్రమం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిధిలోకి వస్తుంది కనుక, శాస్త్ర-సాంకేతిక రంగంలో నవకల్పనలకు విస్తృత ప్రభావాన్ని కలిగివుంటుంది. అందువల్లనే ఎంటర్‌ప్రెన్యూర్‌లు 'నిధి' కార్యక్రమాన్ని ఎంతో మెచ్చుకుంటారు. ఈ కార్యక్రమం కింద సకాలంలో అందిన సహాయం, గ్రాంట్లు ఎంటర్‌ప్రెన్యూర్లు నిలదొక్కుకోవడానికి, తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి దోహదం చేశాయి. అయితే ఈ ప్రక్రియలో కొన్ని సవాళ్లు కూడా వున్నాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవలసింది, అత్యధిక సంఖ్యలో డాక్యుమెంట్లు సమర్పించాల్సి రావడం. ట్యాక్స్‌పేయర్స్ డబ్బులు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవడంలో తప్పులేదు. కానీ చేపట్టబోయే ప్రతి పనిని ప్రారంభంలోనే వివరించాల్సి రావడం నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే ఆర్& డి పని ప్రారంభించిన తర్వాత కొన్ని సందర్భాల్లో ప్రతిపాదనల్లో పేర్కొనని అంశాలపై అనుకోని ఖర్చులు పెట్టాల్సి వస్తుంది. కొన్ని కార్యక్రమాలపై గ్రాంట్‌లో 30శాతానికి మించిఖర్చుపెట్టడానికి వీల్లేదన్న నిబంధనలుంటాయి. మరి ఆవిధంగా ఖర్చు చేయాల్సి వస్తే అందుకు కారణాలు పూర్తిగా డిమాన్‌స్ట్రేట్ చేయాల్సి వస్తుంది. ఒకరకంగా చెప్పాలంటే గ్రాంట్ మంజూరుకు విస్తృతమైన డాక్యుమెంటేషన్ అవసరం. గ్రాంట్ తీసుకున్న తర్వాత రివ్యూలు, డాక్యుమెంట్ల సమర్పణ తప్పదు. ఇక డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేయడం కూడా చాలా కష్టం. సగం పూర్తిచేసిన తర్వాత ఏదైనా చిన్న పొరపాటు చేస్తే అంతకుముందు పూర్తిచేసిందంతా డిలీట్ అవుతుంది. మళ్లీ మొదట్నుంచి పూర్తిచేసుకుంటూ రావాల్సి వుంటుందని ఎంటర్‌ప్రెన్యూర్లు వాపో తుంటారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే 'బిగ్' దరఖాస్తుల సక్సెస్‌రేటు చాలా తక్కువ. అంటే ఇది ఐదుశాతం మాత్రమే వుంటోంది. అంటే వెయ్యిమంది దరఖాస్తులు చేసుకుంటే 50 మందికి గ్రాంట్ మంజూరవుతుంది. దరఖాస్తుదార్లను నిరుత్సాహపరచకూడదంటే కనీసం 10-15 శాతం వరకు సక్సెస్ రేటుండాలనేది అంతర్జాతీయంగా **అనుసరిస్తున్న విధానం.**

ఈ వ్యవస్థలో నెలకొన్న లోపాలతో పాటు, ఈ పథకాలకు నిధులు మంజూరుచేసే ప్రభుత్వ శాఖల్లో కొనసాగుతున్న విపరీత ఆలస్యం మరో ప్రధాన సమస్య. వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు పుణ్యమాని 'నిధి', 'బిగ్' పథకాలకు నిధుల మంజూరు గత 18నెలలుగా విపరీత జాప్యమవుతున్నాయి. మొత్తంమీద చెప్పాలంటే మనదేశంలోని ఇన్నోవేషన్ ఫండింగ్, ఈ రంగంలో సాధిస్తున్న విజయాలకు అనుగుణంగా వుండకపోవడం దురదృష్టం. ఉదాహరణకు నిధి పథకం కింద రూ.100 కోట్లు పెట్టుబడి పెడితే కొద్ది సంవత్సరాల్లోనే ఆయా కంపెనీల మార్కెట్ విలువ రూ.5వేల కోట్లు దాటుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలి. దురదృష్టమేమంటే వేగంమాట దేవుడెరుకు, అసలు ఫండింగే నిలిపోతుంటే కార్యక్ర మం ముందుకెళ్లడం కష్టతరమవుతోంది.

వీటిపై సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన ఒక కమిటీ మెంబర్ చెప్పేది ఇందుకు భిన్నంగా వుంది. 'గ్రాంట్ రూపంలో మంజూరైన నిధుల వినియోగం చాలా నిదానంగా వుంటోంది. డిమాండ్ లేకపోవడం ఇందుకు కారణం కావచ్చు. అందువల్లనే ఎక్కువ నిధులు కేటాయిం పు జరగడంలేదు' అన్నారు. అయితే మరొక నిపుణుడు చెప్పేదేమంటే, ప్రతి 75 దరఖాస్తుల్లో ఐదు లేదా ఆరు లేదా గరిష్టంగా ఎనిమిది మాత్రమే ఆమోదం పొందుతున్నాయి. కేటాయించిన నిధులుఎక్కువగా ఖర్చుకాకపోవడానికి ఇదికూడా ఒక కారణం కావచ్చున్నారు. అయితే కమిటీ మెంబర్ మరోమాట కూడా చెబుతున్నారు. 'దరఖాస్తు చేసుకునేవారిలో చాలామందికి ఇన్నోవేషన్ అంటే స్పష్టమైన నిర్వచనం తెలియడంలేదు. దరఖాస్తు దారులు చేసే ప్రతిపాదనలు, కమిటీ సభ్యులు పరిగణలోకి తీసుకునే ఇన్నోవేషన్ ప్రతిపాదనలకు పొంతన వుండటంలేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో రెండుదశాబ్దాలకు పైగా అనుభవం వున్నవారి దృష్టిలోని ఇన్నోవేషన్‌కు, ఒక ప్రైవే టుసంస్థ లేదా స్టార్టప్‌కు కావలసిన దానికి చాలా తేడా వుంటోంది' అని ఆయన వివరించారు. అంతేకాదు చాలామంది ఇన్నోవేటర్లకు మార్కెట్ అవకాశాలపై అవగాహన లేకపోవడం మరో ఇబ్బంది. ఇన్నోవేటర్లు అద్భుతమైన సృజనశీలురు కావచ్చు. కానీ వారు ఉత్పత్తి చేసే వస్తువు మా ర్కెట్‌కు ఎంతవరకు అవసరమన్నది కీలకమని, కమిటీ మెంబర్ వివరించారు.



శాస్త్రాసాంకేతిక పరిజ్ఞానానికి ఫండింగ్ చేయడమంటే పెట్టుబడిఉత్పత్తి కాదు. ఇక్కడ పరిశోధనల్లో వైఫల్యాలను ఎదుర్కొనాల్సివుంటుంది. అంటే ఈ ఫండింగ్ ద్వారా పరిశోధనల్లో పాలుపంచుకునేవారిని వైఫల్యాలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని కలిగిస్తున్నారని అర్థమని కొందరి వాదన. అంతేకాదు ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ వల్ల కలిగే ప్రయోజనం, ఒక కంపెనీ తన ఉత్పత్తి అమ్మకాల ద్వారా పొందే లాభాలకంటే ఎన్నో రెట్లు ఎక్కువ. ఉదాహరణకు అమెరికా ప్రభుత్వం పరిశోధనలకోసం నిధులను ఖర్చు చేస్తుంది. వీటి ఫలితంగా వచ్చే సాంకేతిక పరిజ్ఞాన బదలా యింపు వంటి చర్యలద్వారా వచ్చే ప్రయోజనం పెట్టుబడితో పోల్చినప్పుడు చాలా స్వల్పంగానే అనిపించవచ్చు. కానీ బోస్టన్ లేదా సిలికాన్ వ్యాలీని పరిశీలిస్తే, ఈ పరిశోధనలు సమాజంపై కలిగించిన ప్రభావ తీవ్రత ఎంతగా వున్నదీ అర్థమవుతుంది. దీన్ని పరిమాణాత్మకంగా గణించడం సాధ్యం కాదు. ఇది చాలా విస్తృతమైందన్నది మాత్రం మన కళ్లెదుటే వున్న సత్యం! అయితే ఇతర ప్రభుత్వ రంగాలపై పెట్టిన పెట్టుబడులకు వచ్చే రిటర్న్‌పై లాభాల విశ్లేషణ మాదిరిగా, శాస్త్రాసాంకేతిక పరిజ్ఞానంపై పెట్టిన పెట్టుబడులను విశ్లేషించడం కుదరదు. అంతేకాదు ఈ రంగానికి గ్రాంట్ల మంజూరు కేవలం బద్ధకస్తులను తయారుచేస్తుందన్న అపోహ కూడా సరైంది కాదు. మిగిలిన రంగాలతో పోలిస్తే శాస్త్రాసాంకేతికరంగానికి సంబంధించిన ఆలోచనలు పూర్తి భిన్నం. ఎంత ఎక్కువ నిధులు కేటాయిస్తే అంతగా ఈ ఆలోచనల బీజాలు మొలకెత్తడానికి అంతగా వె సులుబాటు కలుగుతుంది. ఈ మార్గంలో చాలామంది వైఫల్యం పొందవచ్చు. కానీ నిధుల కేటాయింపు మాత్రం కొనసాగించడంవల్ల, నూతన ఆవిష్కరణకు సంబంధించిన పరిశోధలు నిరంతరాయంగా జరుగుతాయి. ఈరంగంలో తక్షణ ఫలితాలుండవు. నూతన ఆలోచనలు సఫలీకృతం కావడానికి చాలాకాలం పట్టవచ్చు. కానీ ఈ ఫలితాలవల్ల ప్రయోజనం మాత్రం ఊహించలేం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ రంగానికి కేటాయిస్తున్న నిధులను ఇప్పటికంటే పదిరెట్లు పెంచా ల్సిన అవసరం వుంది. అప్పుడు విజయగాథల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గదు.

ప్రభుత్వం స్టార్టప్‌లకు ఇచ్చే మద్దతువల్ల స్టార్టప్‌లపై మదుపర్లు, కస్టమర్లు లేదా ఇతర భాగస్వాములు పెట్టే పెట్టుబడులకు ఒక సార్థకత ఏర్పడుతుంది. ప్రభుత్వం సమకూర్చే నిధులు, బాహ్యంగా వచ్చే పెట్టుబడులను ఆకర్షించడానికి వీలుగా వుండాలి తప్ప వాటికి ప్రత్యామ్నాయంగా వుండకూడదు. అంటే ప్రభుత్వ అందించే నిధులు ఉత్ప్రేరకం మాదిరిగా పనిచేయాలన్నమాట! అయితే ప్రభుత్వం అందించే గ్రాంట్లు నూటికి నూరుపాళ్లు నగదు రూపేణా వుండాలి తప్ప, ఈక్విటీ మేనేజ్‌మెంట్ రూపంలో వుండకూడదు. తక్షణమే ప్రభుత్వం అందించిన గ్రాంట్లకు ఫలితాలు రాకపోవచ్చు. కానీ ఈ గ్రాంట్లను పొంది విజయవంతమైన కంపెనీలు, ఉద్యోగులను నియమించుకున్నప్పుడు వారి జీతభత్యాల్లో చెల్లించే ఆదాయపుపన్ను, జీఎస్‌టీ వంటి రూపేణా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందనేది కొందరి విశ్లేషణ!



సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వశాఖకు చెందిన ఒక కమిటీ సభ్యుడు చెప్పేదేమంటే ప్రభుత్వం కొన్ని ప్రత్యేక రంగాలపై దృష్టి ప్రస్తుతం కంటే రెట్టింపు స్థాయిలో కేంద్రీకరించాలి. "గుర్తించిన కొద్ది అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, ఈ రంగాల్లో పరిశోధనలు, నవకల్పనలను ప్రోత్సహించి, ఆ రంగాల్లో నవకల్పనల సృష్టిచేసినవారికి తగిన విధంగా గౌరవం, గుర్తింపు క ల్పించడం, అదనపు నిధులు కేటాయించడం చేయవచ్చు", అని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మనదేశంలో చాలా ఇన్నోవేటివ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కానీ తగినంతమంది ఇందులో పాలుపంచుకోవడంలేదు.

ప్రస్తుతం 'నిధి', 'బిగ్' తదితర పథకాలకు ప్రభుత్వం జరుపుతున్న నిధుల కేటాయింపులు ఏమూలకూ సరిపోయేవిగా వుండటంలేదు. హార్డ్‌వేర్, డీప్ టెక్నాలజీ కంపెనీలు ఆర్& డి కార్యకలాపాల నిర్వహణకు ఈ నిధులు సరిపోవు. ఉదాహరణకు 'నిధి' కార్యక్రమంలో భాగమైన 'ప్రయాస్' కింద అందిస్తున్న రూ.10లక్షల గ్రాంట్ ఏమూలకూ సరిపోదు. శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞాన రంగమే హై రిస్క్‌తో కూడుకున్నది కావడంవల్ల ఎక్కుమంది దీనివైపు ఆకర్షితులు కావడంలేదు. ప్రతిభావంతులు ఈ రిస్క్‌ను చేపట్టే రీతిలో ప్రోత్సహించాలంటే నిధులు మరింత పెంచక తప్పదు.

ప్రతిభావంతుల ఆవిష్కరణల వల్ల కలిగే ప్రయోజనం తాత్కాలికం కాదు, తరతరాలకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం మనప్రభుత్వం సీడ్‌ఫండ్ కింద కేటాయిస్తున్న నిధులు రూ.కోటి. ఈ మొత్తం కూడా చాలా అరుదైన వాటికి మాత్రమే అందుతుంది. ఒక ప్రాజెక్టు రూ.2-4కోట్ల పరిధిలోవున్నదనుకున్నప్పుడు, ఎవరైనా పెట్టుబడిదారు ముందుకు వస్తే, అప్పుడు ఒక మదుపరి+ఒక సీడ్‌ఫండ్ కలిపినా ఇంకా వ్యత్యాసం అధికంగానే వుంటుంది.

ఒక ఔత్సాహికుడు ఒక హార్డ్‌వేర్ యూనిట్‌ను నెలకొల్పాలనుకున్నప్పుడు, అందుకు భూమి, కర్మాగార భవనాల నిర్మాణం, యంత్రాల స్థాపన, ఉద్యోగుల నియామకం వంటి అనేక కార్యక్రమాలు ఇందులో ఇమిడివుంటాయి. అంతేకాదు ఫైనాన్స్, మార్కెటింగ్ వంటివి అవసరం. వీటన్నింటిని పూర్తిచేయాలంటే రూ.10కోట్లు ఏమూలకు సరిపోని స్థితి వుంటుంది. ప్రభుత్వం వద్ద ఇటువంటి వాటికి మద్దతిచ్చే పథకాలు కూడా ఏమీ లేవనే చెప్పాలి. అయితే ఆర్& డి ప్రయాణం చాలా సుదీర్ఘమైంది. రిస్క్ కారకాలే ఎక్కువ. కానీ మనదేశంలో రిస్క్ తీసుకునే అవకాశాలు, అందుకు అవసరమైన సరైన దన్ను లేకపోవడంవల్ల ఈ ప్రయాణం చాలా కొద్దిదూరం మాత్రమే సాగిందని చెప్పాలి.

భారత్ మాదిరిగానే సాంకేతిక అభివృద్ధి ఆకాంక్షలు కలిగిన పాశ్చాత్య దేశాలు ఈరంగంలో పె ట్టుబడులను మార్కెట్ వాస్తవికతల ఆధారంగా కొనసాగిస్తున్నాయి. ముఖ్యంగా సాంకేతికంగా అద్భుత ప్రగతి సాధించిన ఇజ్రాయిల్ మార్కెట్ వాస్తవికతల ఆధారంగా ఎప్పటికప్పుడు నిధుల కే టాయింపులను సరిచేస్తుంటుంది. ఈ దేశం అమలు చేస్తున్న 'యోజ్మా' అనే కార్యక్రమం గొప్ప ప్రాచుర్యం పొందింది. ఈరంగంలో ప్రభుత్వం సమకూర్చే నిధులు నియంత్రణ కంటే ఉత్ప్రేరకాలుగా ఉపయోగపడుతున్నాయి. అంటే ప్రైవేటు పెట్టుబడిదార్లకు మ్యాచింగ్ ఫండ్స్‌ను అందజే స్తూ ప్రభుత్వ ఈక్విటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. సింగపూర్ కూడా స్టార్టప్‌లకు 2.5లక్షల నుంచి 5లక్షల డాలర్ల వరకు నిధులను సమకూరుస్తోంది.

ఇక్కడ బ్యూరోక్రసీ ప్రమేయం తక్కువగా వుండటం ఎంటర్‌ప్రెన్యూర్ల ప్రశంసలందుకుంటోంది. యూరప్‌కు చెందిన స్వీడన్ వంటి చిన్న దేశాలు ఎక్కువగా ఎగుమతులపైనే ఆధారపడతాయి. అందువల్ల తమ స్టార్టప్‌లు అంతర్జాతీ యస్థాయిలో అభివృద్ధి చెందడానికి వీలుగా ప్రోత్సాహాలు అందిస్తున్నాయి. మనదేశ ఫార్మారంగంకూడా పూర్తిగా ఎగుమతుల ఆధారంగానే అభివృద్ధిచెందిందనేది గుర్తుంచుకోవాలి.మొత్తంమీద చెప్పాలంటే భారత్ శాస్త్ర-సాంకేతిక రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే నిధుల కేటాయింపు పెంచక తప్పదు.

# కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే..!

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.



### సీజనల్ వ్యాధులకు చెక్..

వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### డెంగీ నుంచి త్వరగా రికవరీ..

డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది. దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు. కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.

### చర్మ సంరక్షణకు..

వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది. దీని వల్ల అనేక రకాల చర్మ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ ను మరింత సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా కివి పండ్లను వర్షాకాలంలో తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# కుంకుమ పువ్వు కేవలం గర్భిణీలకే కాదు..
# అందరికీ ఎంతో మేలు చేస్తుంది..!



గర్భంతో ఉన్న మహిళలు కుంకుమ పువ్వును పాలలో కలిపి తాగాలని మన పెద్దలు చెబుతుంటారు. వైద్యులు కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటారు. కుంకుమ పువ్వు కలిపిన పాలను తాగడం వల్ల గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలు ఆరోగ్యంగా పుడతారని వైద్యులు చెబుతుంటారు. అయితే కుంకుమ పువ్వు అనగానే కేవలం గర్భిణీలు మాత్రమే దీన్ని తీసుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. వాస్తవానికి కుంకుమ పువ్వును అందరూ తీసుకోవచ్చు. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కుంకుమ పువ్వు రెక్కలు 2 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు తాగవచ్చు. ఇలా కుంకుమ పువ్వుతో తయారు చేసే టీని తాగుతుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### మానసిక సమస్యలకు..

కుంకుమ పువ్వు టీని సేవించడం వల్ల మన మెదడులో న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తి పెరుగుతుంది. డోపమైన్, సెరొటోనిన్‌లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. వీటిని మూడ్‌ను నియంత్రించే సమ్మేళనాలుగా చెబుతుంటారు. అందువల్ల కుంకుమ పువ్వుతో తయారు చేసే టీ ని తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. కుంకుమ పువ్వులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా క్రోసిన్, క్రోసెటిన్, సఫ్రనాల్, కాంప్‌ఫెరాల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ వ్యాధుల వంటి ప్రాణాంతక రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..

కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఈ టీని సేవిస్తుంటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. శరీరంలో క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా పెద్దపేగు, బ్రెస్ట్, లంగ్, ప్రోస్టేట్, బోన్ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. ఈ విషయాన్ని సైంటిస్టులు తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. కుంకుమ పువ్వు టీని రోజూ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. కుంకుమ పువ్వుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలను రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా అడ్డుకోవచ్చు.

### మహిళల సమస్యలకు..

మహిళలకు నెలసరి సమయంలో అనేక రకాల సమస్యలు వస్తుంటాయి. అలాంటి వారు కుంకుమ పువ్వు టీని సేవిస్తుంటే ఫలితం ఉంటుంతి. దీంతో వారికి ఉండే చిరాకు, తలనొప్పి, ఆహారంపై యావ, నొప్పులు వంటి సమస్యలు తగ్గిపోతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కుంకుమ పువ్వు టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కుంకుమ పువ్వు టీని తప్పకుండా తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కుంకుమ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. కంటి చూపును పెంచుతాయి. కళ్ల సమస్యలు ఉన్నవారు కుంకుమ పువ్వు టీని తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇలా కుంకుమ పువ్వుతో మనం అనేక లాభాలను పొందవచ్చు.

# దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి..



## ఎన్నో లాభాలను పొందవచ్చు..!

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

### యాంటీ ఆక్సిడెంట్లు అధికం..

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

### క్యాన్సర్ రాదు..

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.

# డార్క్ చాకొలెట్లను తరచూ తింటే
# ఇన్ని లాభాలు కలుగుతాయా..



చాకొలెట్లలో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వీటిని చిన్నారుల నుంచి పెద్దల వరకు చాలా మంది ఇష్టంగానే తింటుంటారు. అయితే అన్ని చాకొలెట్లూ ఆరోగ్యకరం కాదు. కానీ డార్క్ చాకొలెట్లు మాత్రం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాకొలెట్లలో కొకొవా అధికంగా ఉంటుంది. కనుక అలాంటి చాకొలెట్లను తింటే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు. డార్క్ చాకొలెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటి వల్లే ఈ చాకొలెట్లు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ చాకొలెట్లలో ఫ్లేవనాల్స్ ఉంటాయి. ఇది ఒక రకమైన ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతుంది. అలాగే వీటిలో పాలిఫినాల్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

డార్క్ చాకొలెట్లలో అనేక ఆర్గానిక్ సమ్మేళనాలు ఉంటాయి. సాధారణంగా మనకు. ఇవన్నీ బెర్రీ జాతులకు చెందిన పండ్లలో అధికంగా లభిస్తాయి. కానీ డార్క్ చాకొలెట్లను తినడం వల్ల కూడా యాంటీ ఆక్సిడెంట్లను అధికంగా పొందవచ్చు. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డార్క్ చాకొలెట్లలో అధికంగా ఉండే ఫ్లేవనాల్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది రక్త నాళాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫలితంగా బీపీ తగ్గుతుంది. బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా ఉంటాయి. కనుక హైబీపీ ఉన్నవారు డార్క్ చాకొలెట్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

### డయాబెటిస్ నియంత్రణకు..

డార్క్ చాకొలెట్లలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్త పడవచ్చు. డార్క్ చాకొలెట్లు తియ్యగా ఉంటాయి. కానీ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ చాకొలెట్లను తింటే షుగర్ లెవల్స్ అంతగా పెరగవు. పైగా ఈ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిరభ్యంతరంగా డార్క్ చాకొలెట్లను తినవచ్చు. ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు.

### మెదడు యాక్టివ్‌నెస్ కోసం..

డార్క్ చాకొలెట్లలో ఉండే ఫ్లేవనాల్స్ మెదడుకు రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. యాక్టివ్‌గా మారుతుంది. అప్రమత్తత పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు. చిన్నారులకు డార్క్ చాకొలెట్లను తరచూ ఇస్తుంటే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. చదువుల్లోనూ రాణిస్తారు. అయితే డార్క్ చాకొలెట్లను మాత్రమే ఇవ్వాలి. చక్కెర అధికంగా ఉండే సాధారణ చాకొలెట్లను ఇవ్వకూడదు. ఇక డార్క్ చాకొలెట్లను తినడం వల్ల మన శరీరంలో ఎండార్ఫిన్లు రిలీజ్ అవుతాయి. ఇవి ఫీల్ గుడ్ హార్మోన్ల జాబితాకు చెందుతాయి. కనుక మన మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్ర లేమి నుంచి బయట పడవచ్చు. ఇలా డార్క్ చాకొలెట్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.
ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# గోధుమ పిండికి ఇవి కలిపితే
# టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది. మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు



**అమరావతి, నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ–, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు– తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు–కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు– కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు– వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ– పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ–సీఎస్‌కు రూ. 99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు–కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ–కై–క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కోస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

- వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది
- ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్‌కు మెయిల్
- మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు
- రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం
- రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు

# విజయ్ దేవరకొండ కేసు విచారణ

## తీర్పును వాయిదా వేసిన హైకోర్టు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
సినీ హీరో విజయ్ దేవరకొండ దాఖలు చేసిన ఫిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ పై తీర్పు వాయిదా వేసింది. గతంలో విజయ్ దేవరకొండ ఓ మూవీ ఈవెంట్‌లో గిరిజనులను కించపరిచేలా, వారి ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ గిరిజన సంఘాల నాయకులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని విజయ్ దేవరకొండ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయ్ తరఫు న్యాయవాది కోర్టులో ఇవాళ తన వాదనలు వినిపించారు. విజయ్ వ్యాఖ్యలు చేసిన రెండు నెలలు తరువాత గిరిజన నాయకులు ఫిర్యాదు చేశారని, ఇందులో దురుద్దేశం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు. విజయ్ దేవరకొండ సామాజిక మాధ్యమాల్లో క్షమాపణ కూడా చెప్పారని హైకోర్టుకు వివరించారు. అయితే సోషల్ మీడియాలో చెప్పిన క్షమాపణలు పరిగణలోకి తీసుకోకూడదని ప్రతివాదుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువురి వాదనలు ముగియడంతో హైకోర్ట్ తీర్పును వాయిదా వేసింది.

# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

- స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ
- సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ– అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ– అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోం దని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ–2 మూవీలో నటిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సింహా, లెజెండ్, అఖండ బ్లాక్ బస్టర్ చిత్రాల తర్వాత బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలోని 4వ చిత్రమిది. అఖండ–2 బ్లాక్ బస్టర్ మూవీ అఖండకు సీక్వెల్. కాగా, ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కానున్నట్లు– సమాచారం.

# సుప్రీం తీర్పు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు

## మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్ , నేటిధాత్రి:**
తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ స్పీకర్ దగ్గర ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టులాంటింది. ఉపఎన్నికలు ఎలా వస్తాయి అధ్యక్షా అని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును తప్పుపట్టేలా వ్యాఖ్యానించారు. ఇపుడు ఉపఎన్నికలు ఎలా వస్తాయో సుప్రీం కోర్టు చెప్పింది అని వివేకానంద తెలిపారు. సీఎం అధికార మదంతో రాచరికాన్ని తలపించేలా మాట్లాడిన వ్యాఖ్యలకు విరుద్ధంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. సుప్రీం తీర్పు మీద ఏ మాత్రం నమ్మకమున్నా పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి. పార్టీ మారగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వాన్ని కోల్పోయేలా చట్టం తెస్తామని ఏఐసీసీ మేనిఫెస్టోలో చెప్పారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో అది ఒకటని రాహుల్ చెప్పారు. ఏ మాత్రం తాను మేనిఫెస్టోలో పెట్టిన దానిపై గౌరవమున్నా రాహుల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు– కోసం చొరవ చూపాలి అని వివేకానంద పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీది ఓ మాట.. గల్లీలో రేవంత్ రెడ్డిది ఇంకో మాట. ద్వంద్వ ప్రమాణాలకు కాంగ్రెస్ చిరునామాగా మారింది. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ ఆహ్వానిస్తుంది. ఇక మూడు నెలలు ఆగకుండా స్పీకర్ వెంటనే తన నిర్ణయం ప్రకటించాలి. సుప్రీంకోర్టు తాజా తీర్పు మా పార్టీ తొలి విజయం.. ఈ విజయ పరంపర కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా బుద్ధి తెచ్చుకుని వ్యవహారించాలి అని ఎమ్మెల్యే వివేకానంద మండిపడ్డారు.



# 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు.
కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది.
అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

**నెల్లూరు, నేటిధాత్రి:**
రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ దానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ– కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ–డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ–డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ–డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు.
లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు–న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి–కై–నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.



- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం
- పరామర్శించ డానికి వస్తే తప్పేంటి
- ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు
- ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు
- జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ
- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ
- మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ



**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాల్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని–కై–న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999